
TIMES OF VARTHA (23-06-2025)ma_times of varha main (13-2).qxd 6/23/2025 10:47 AM Page 5

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
13-04-2025


# సీఆర్పీలకు పాఠశాల పర్యవేక్షణ అధికారాలు ఇవ్వాలి

### సీఆర్పి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ పాషా



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని క్లస్టర్ రిసోర్స్ పర్సన్లకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులతో పాటు (సీఆర్పీలు) పూర్తి స్థాయి పాఠశాల పర్యవేక్షణ అధికారాలు ఇవ్వాలని సీఆర్పి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మహబూ బ్ పాషా డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను పర్యవేక్షకు లుగా నియమించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. "ఉపాధ్యాయులనే పర్యవేక్షకులుగా నియమించడం విద్యా హక్కు చట్టం-2009 (ఆర్‌టీఈ ఏసీటీ)ను ఉల్లంఘించడ మేనని ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని మహ బూబ్ పాషా అన్నారు. పూర్తి అర్హతలు కలిగి, 13 సంవత్సరాలుగా పాఠశాల పర్య వేక్షణలో అనుభవం ఉన్న సీ ఆర్పీలను అధికారికంగా పర్యవేక్షణ అధికారులుగా నియ మించాలని ఆయన అభిప్రాయపడ్డారు. స్కూల్ అసిస్టెంట్‌కు అర్హతలు (డిగ్రీ, బీఈడ్, టెట్, రోస్టర్, మెరిట్ ఆధారంగా డి ఎస్సీ నియామకం) కలిగి ఉండే సీఆర్పీలు విద్యా వ్యవస్థకు బలమైన సహాయంగా ఉ ంటారని తెలిపారు. ఉపాధ్యాయులే పర్య వేక్షకులు అయితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దయ నీయంగా ఉంది. ఉ పాధ్యాయులే బోధన చేస్తూ, తామే పర్య వేక్షణ చేయడం పారదర్శకత లోపిస్తుందన్నారు. 2011 ముందు ఎంఆర్‌పీ వ్యవస్థలో తలెత్తిన లోపాలు, తదనంతరం వచ్చిన సీఆర్‌పీ వ్యవస్థ విద్యా నాణ్యతకు తోడ్పడిన దృష్టాంతా లుగా ఆయన గుర్తు చేశారు. అప్పట్లో 'మానిటరింగ్' అనే పదాన్ని టీచర్ యూనియన్లు వ్యతిరేకించి అధికారులను ఒత్తిడిచేసి సీఆర్పీల పర్యవేక్షణ అధికారాలను తొలగించే శారని ప్రస్తుతం పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండగా, పర్యవేక్షకులుగా నియమించడం వల్ల 4వేల మంది ఉపాధ్యా యులు బోధనకు దూరం అవుతారని, ఇది విద్య హక్కు చట్టం 2009న ఉల్లంఘించడం అవుతుందని, ఇది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు.

# నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఇందిరమ్మ ఇండ్లు పేదల పాలిట వరం

### భూమి పూజలో పాల్గొన్న బీర్ల శంకర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ లన్నిటిని నెరవేరుస్తూ వస్తుందని, పేదల సొంతింటి కల నెరవేర్చందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీర్ల శంకరయ్య తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని యాదిగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామంలో లబ్ధిదారు లైన మొగలిపాక నరేష్, మాదిపాక సుధాకర్, ఇంజ చంద్రయ్య, దేవరకొండ నర్సింలు, మక్కల దుర్గయ్య లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను భూమి పూజ చేశారు ఈ కార్యక్రమం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ సిద్దులు కొక్కొండ యాదగిరి మధు మల్లేష్, కలపల్లి బైలయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ప్రజాపాలన ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదల పాలిట వరమని అన్నారు, టిఆర్ఎస్ పాలనలో పేదోడికి గుర్రైన జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీర్ల శంకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ పథకంలో అర్హులైన లబ్ధిదారులందరికి ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారని, విడుతలవారీగా నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహ పథకం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కాంగ్రెస్



పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### వారం రోజులపాటు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం : ఎస్సై పొదిలి వెంకన్న

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్విని యోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎస్సై పొదిలి వెంక న్న మాదకద్రవ్యాల అవగాహన కార్య క్రమం నిర్వహించారు. జూన్ 20 నుం చి 26వ తేదీ వరకు అవగాహన కార్యక్ర మం వారం రోజులపాటు నిర్వహించి నట్లు ఆయన తెలిపారు, ఎస్ఐ మాట్లా డుతూ ప్రతీ ఏడాది జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్విని యోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినంగా పాటిస్తారని తెలిపారు. ఏ దేశ పురోగతి అయినా ఆ దేశ యువతపైనే ఆధారపడి ఉంటుందని, యువశక్తిని మించింది ఈ భూ మండలంలోనే లేదన్నది ఎవరూ కాదనలేని నిజమని అన్నారు. ఈ మధ్యకాలంలో మాద కద్రవ్యాల వినియోగం పెరిగిపోవడం, ఆ ప్రభావం యువతపైనే ఎక్కువగా ఉండడం ఆందోళన కలిగించే విషయమని ఈ మత్తుకు అలవాటు పడ్డారంటే వారి జీవితం చిత్తు అయి నట్టేనని అన్నారు, డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు, దుష్ప్రభావాలు, వాటిని అక్రమంగా రవాణా చేయడం వల్లఎదురయ్యే చట్టపరమైన చిక్కులపై అవగాహన కలిగించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపా రు, చిన్నపిల్లలు, యువతే లక్ష్యంగా.. డ్రగ్స్ సరఫరా చేసేవారు చిన్నపిల్లలు,యుక్త వయస్కులనే ఎరగా చేసుకుం టున్నారని అన్నారు, పేదింట్లో పుట్టి డ్రగ్స్ కి అలవాటైన వారు నేరాలు చేయడానికి కూడా వెనకాడట్లేదని వీటిని కొనడానికి దొంగతనాలు చేయడం వంటి నేరాలకు పాల్పడు తున్నారని కొందరు డ్రగ్స్కు బానిసై సమయానికి అందక ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. పాకెట్ మనీ ఇవ్వాలని ఇంట్లో వారిని ఇబ్బంది పెడుతూ, పదునైన వస్తువులు చూపించి వారిని భయపెడుతున్న సంఘట నలు




చూస్తున్నాం. ఇలాంటి స్థితిలో వారు డబ్బు కోసం ఏదైనా చేయడానికి సిద్ధమై లేనిపోని చిక్కుల్లో ఇరుక్కుంటున్నారు, హత్యలుచేయడానికి సైతం వెనకాడకుండా చివరకు జైలు గోడల మధ్య మగ్గుతున్న వారూ ఉన్నా రని . అమ్మానాన్నలు ఆలోచించండి. 'మా పిల్లలు అందరిలా కాదు' అని వారిపై అపారమైన నమ్మకాన్ని పెట్టుకోవడం తప్పు కాదు. ఫ్రీడమ్ ఇచ్చినందుకు పిల్లలు అన్నీ మీకు తెలిసేలానే చేస్తారు అనుకోవడం తప్పు వారి నీ మానసిక పరిస్థితిని ఎప్పుడూ గమనిస్తూ ఉండడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యతని పరిస్థితి చేజారిపో యాక ఏం చేసినా ప్రయోజనం ఉండదని దాని గుర్తుపెట్టుకోవాలని ఎస్సై వెంకన్న సూచించారు.

# యువతపై మాదకద్రవ్యాల పంజా



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

యువకులు డ్రగ్స్ నుండి అప్రమత్తంగా ఉండాలని నాగారం మండల ఎస్ఐ ఐలయ్య అని అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నాగారం సర్కిల్ పరిధిలోని నాగారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై ఐలయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మారుమూల ప్రాంతాల్లో గంజాయి భూతం జడలు విప్పుతోంది. విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచే స్తోంది. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫియా చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాప కింద నీరులా తన సామ్రాజ్యాన్ని విస్తరించింది. మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు తీసుకుంటున్న వారిలో ఎక్కువ శాతం మంది ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. టీబీ, క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులతో మంచం పడుతున్నారు. మత్తు పదార్థాలు సరదా కోసం అలవాటు చేసుకొని వాటికి బానిసలై అతిచిన్న వయసులోనే వృద్ధులుగా కనిపించేవారు కొందరుంటే, ఇంకొంత మంది జీవచ్ఛవాల్లా కాలం గడుపుతున్నారుఅని అన్నారు. యువత విద్యార్థులు బాలలు రేపటి దేశ భవిష్యత్తు అని మీలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారు అన్నారు. ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ పోలీస్ స్టేషన్లో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించి సేవలందించిన పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయమని ఎస్ఐ రంజిత్ అన్నారు. బదిలీపై వెళ్తున్న ఏ ఎస్ ఐ లు గంగాసాగర్, నరసయ్య, హెడ్ కానిస్టేబుల్ బాబు, కానిస్టేబుల్ లు వెంకటలక్ష్మి, సుధాకర్ రెడ్డి, జ్యోతి, హోంగార్డులు అంబర్ సింగ్, గజిరామ్‌లు సాధారణ బదిలీలలో భాగంగా జిల్లా లోని పలు పోలీస్ స్టేషన్లకు బదిలీ కాగా వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.